## పిల్లల కొరకు బైబిలు

### బహుమతులు

# యెహోషువ నాయకత్వ బాధ్యతలను స్వీకరించుట




**వ్రాసిన వారు**: Edward Hughes

**వివరించిన వారు**: Janie Forest

**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen


**కథ** 13 **నుండ** 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు** Telugu

మోషే మరణించిన తరువాత ఇశ్రాయేలీయులను నడిపించుటకు తనను దేవుడు ఎన్నుకొన్నాడని యెహోషువ గ్రహించాడు. ఆ పనికొరకు యెహోషువ తన్నుతాను సిద్ధపరచుకొన్నాడు. ప్రజలు తన మాటకు విధేయత చూపించినయెడల వారికి వాగ్దాన దేశములో విజయమును మరియు ఐశ్వర్యమును ఇస్తానని దేవుడు యెహోషువకు వాగ్దానము చేశాడు.



1

దేవునికి ఎల్లప్పుడు విధేయత చూపి యెహోషువను వెంబడిస్తామని ఇశ్రాయేలీయులు వాగ్దానము చేశారు.



యెరికో పట్టణమును వేగు చూచుటకు యెహోషువ కొందరిని పంపించాడు. మొదట ఇశ్రాయేలీయులు యుద్ధము చేయవలసినది ఈ యెరికో మీదనే.

2



కొందరు వేగులవారు దేశములో ప్రవేశించారని యెరికో రాజు తెలుసుకొని వారిని పట్టుకొనుటకు తన సైనికులను పంపాడు. వారు రాహాబు ఇంటికి వచ్చి తలుపును గట్టిగాకొట్టి వేగులవారికోసం వెదికారు. వెంటనే రాహాబు వారిని జనుపకట్టెలో దాచిపెట్టింది.

3

ఆ సైనికులు వెళ్ళిపోయిన తరువాత ఆమె త్రాడు వేసి వారిని క్రిందికి దించింది. ఆమె వేగులవారికి ఎందుకు సహాయంచేసింది? దేవుడు వారితో ఉన్నాడని ఆమెకు తెలుసు. తన ప్రాణం కాపాడబడాలని ఆమె అనుకొంది. రాహాబును ఆమె కుటుంబమును రక్షిస్తామని వేగులవారు ఆమెకు వాగ్దానము చేశారు.



4

యెరికోను చేరకమునుపు ఇశ్రాయేలీయులు యొర్దాను నదిని దాటవలసివచ్చింది. కాని నదిని దాటుటకు అక్కడ వంతెన లేదు. ఇప్పుడు ప్రజలు ఎలా ఆ నదిని దాటబోతున్నారు?



5

పది ఆజ్ఞలు ఉన్న నిబంధన మందసమును మోయుచున్న యాజకులు ప్రజలకు మరియు సైన్యముకు ముందుగా నడవాలని దేవుడు యెహోషువకు ఆజ్ఞాపించాడు. యాజకుల పాదములు నదిని తాకగానే దేవుడు అద్భుతం చేశాడు. దేవుడు ఆ నదిని ఆరిపోవునట్లుగా చేశాడు.



6

ప్రజలందరు నదిని దాటిన తరువాత వారు పన్నెండు పెద్ద రాళ్లను తెచ్చి యొర్దాను నదీతీరమున ఉంచారు. దేవుడు తమ యెడల జరిగించిన కార్యములను తమ పిల్లల పిల్లలకు చెప్పుటకై ఈ రాళ్లు జ్ఞాపకార్థముగా ఉండాలని దేవుడు ఆజ్ఞాపించాడు.



7



యెరికో పట్టణపు గోడలు చాలా బలమైనవి. తన ప్రజల పక్షమున దేవుడే యుద్ధమును జరిగించి జయమును అనుగ్రహిస్తాడని చూపుటకు దేవుడు తన సేనాధిపతిగా ఒక దూతను పరలోకమునుండి యెహోషువ వద్దకు పంపాడు.

8



ఇప్పుడు యెరికోపై దాడి చేయమని దేవుడు యెహోషువకు ఆజ్ఞాపించాడు. ఈ యుద్ధవ్యూహం చాలా వింతగా ఉంది. దేవుని ప్రజలందరూ ఆ పట్టణముచుట్టు ప్రతిదినం ఆరుసార్లు మరియు ఏడవ దినమున ఏడుసార్లు తిరగాలి. వారు బూరలు ఊది కేకలు వేసినపుడు ఆ పట్టణపు గోడలు కూలిపోతాయి.

9

యెహోషువ మరియు ప్రజలందరూ దేవుడు చెప్పినట్లే చేశారు. బహుశా  బూరలు ఊదుచూ కేకలు వేస్తున్న ఇశ్రాయేలీయులను చూచి యెరికో ప్రజలు హేళన చేసిఉంటారు. కాని ఏడవ దినమున ఏడుమారులు పట్టణము చుట్టూ తిరిగిన తరువాత యాజకులు పొట్టేలుకొమ్ము బూరను ఊదినపుడు దేవుడు వాగ్దానము చేసినట్లే యెరికో గోడలు కూలిపోయాయి.








10



రాహాబు ఇంటివారు మాత్రమే రక్షింపబడ్డారు. ఆమె ఒక తొగరు దారమును కిటికీకి కట్టింది. దేవుడు చెప్పినట్లుగానే వారు యెరికోను నాశనము చేశారు కాని రాహాబును ఆమె ఇంటివారందరిని రక్షించారు.

11



వారు ఆ పట్టణములోని బంగారమును, ఇత్తడిని దేవుని ధనాగారములో ఉంచారు. ఆ యెరికో పట్టణమును కట్టించబోవు వారిమీదికి వచ్చు శాపమును యెహోషువ వారితో చెప్పాడు. కనానులో ఉన్నవారందరూ యెహోషువ యెరికోను ఓడించిన విషయం విని భయపడ్డారు. దేవుడు తన ప్రజలకు తోడుగా ఉన్నాడని కనానీయులకు తెలుసు.

12

యెహోషువ నాయకత్వ బాధ్యతలను స్వీకరించుట

ఈ కథను మనము బైబిలులో

యెహోషువ **1-6** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!